RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 38 పేజీలు - 05 వెల - 04/- ఆదివారం 10 నవంబర్ 2024

# భవిష్యత్ అంతా టూరిజందే



-రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీ ప్లేన్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు.!

-మార్చి నుంచి పర్యాటకులకు సీప్లేన్ అందుబాటులోకి తెస్తాం.

-పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హెూదా ఇచ్చాం.

-శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రుల మాస్టర్ తో కమిటీ.

-శ్రీశైలం ప్రెస్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

2లో



- సీప్లేన్ సర్వీసులతో మరింత అభివృద్ధి: చంద్రబాబు
- రానున్న రోజులలో సీ ప్లేన్ సర్వీస్ లకు ప్రాధాన్యం
- గత ప్రభుత్వ విధానాలతో ఎపి అధోగతి పాలు
- వాటిని ఇప్పుడు సరిచేసే పనిలో పడ్డాం
- ఎపిని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- సీప్లేన్ సర్వీస్ ప్రారంభసభలో చంద్రబాబు

# డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాల్సిందే

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్..

గంజాయి, డ్రగ్స్, నేరాలు అరికట్టాల్సిందే

గత ప్రభుత్వ నుంచి వారసత్వంగా కూటమి ప్రభుత్వానికి..

ప్రత్యేక దృష్టి పెట్టాలంటూ అమిత్ షాకు పవన్ ట్వీట్



అమరావతి నవంబర్ 9ఆంధ్ర ప్రగతి:
'రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారిందని అన్నారు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్.. గత ప్రభుత్వం నుంచి మన ఎన్డీఏ ప్రభుత్వానికి డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను వారసత్వంగా సక్రమించాయని అన్నారు.. ఈ నేర సంస్కతిని, డ్రగ్స్ మాఫీయాను కూకటి వేళ్లతో పెకలించి వేయాలని కోరారు.. ఈ మేరకు ఆయన నేడు ఎక్స్ లో ట్వీట్ చేస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాని టాగ్ చేశారు..కొంతకాలం క్రితం, విశాఖపట్నం పోర్టులో కొకైన్ షిప్‌మెంట్‌ను స్వాధీనం చేసుకోవడం సంచలనం కలిగిందన్నారు. అలాగే దేశంలోని ఇతర చోట్ల పట్టుబడిన డ్రగ్స్‌కు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థతో సంబంధాలు ఉన్నాయని పవన్ పేర్కొన్నారు. ఇది గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందిందని చూపిస్తుందన్నారు పవన్.. ఈ నేరగాళ్లను కట్టడి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..**మిగతాది 2లో...**




# పవన్‌తో డీజీపీ భేటీ

అమరావతి నవంబర్ 9ఆంధ్ర ప్రగతి:
ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తో రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో వీరిద్దరూ పలు విషయాలపై చర్చించుకున్నారు. ఇటీవల రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడి ఘటనలు అలాగే సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులపై కూటమి ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న నేరాలు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, అరెస్టులపై డిప్యూటీ సీఎం పవన్‌తో చర్చించినట్లు సమాచారం. గతంలో సామాజిక మాధ్యమాల్లో వైఎస్సార్సీపీ నేతల పోస్టులపై చర్యలు తీసుకోవడంలో పోలీసుల తీరుని పవన్ కల్యాణ్ తప్పుబట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో డీజీపీ ద్వారకా తిరుమలరావు సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం



అమరావతి నవంబర్ 9ఆంధ్ర ప్రగతి:
మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం రేగింది. సాగర్ కెనాల్ రీడింగ్ కోసం తెలంగాణ సిబ్బంది నాగార్జున సాగర్ డ్యాం వద్దకు వెళ్లగా.. అక్కడి ఏపీ సిబ్బంది వారిని అడ్డుకోవడమే కాకుండా.. 'తెలంగాణ వారికి మీకు ఇక్కడేం పని?' అంటూ వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు మళ్లీ ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదం మొదలైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మునుపటి ప్రభుత్వాల్లో కూడా ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం నెలకొన్న విషయం తెలిసిందే. అప్పట్లో ఏపీ మిగులు జలాలను దొంగిలిస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపించగా.. తెలంగాణ ప్రభుత్వమే అక్రమంగా జల విద్యుత్ కోసం నీటిని మళ్లిస్తోందని ఏపీ ఆరోపించింది. ఈ ఆరోపణ మధ్య ఇరు రాష్ట్రాలు శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల వద్ద భారీగా బలగాలను మోహరించాయి.



# ఏపీలో నామినేటెడ్ పోస్టుల రెండో జాబితా విడుదల..

59 మందితో జాబితా విడుదల చేసిన ప్రభుత్వం

2లో




2లో

# ఏపీ అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజు సస్పెన్షన్

- అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పేరు మీద డీజీపీకి లేఖ రాసిన విజయరాజు
- తీవ్రంగా పరిగణించిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్
- గవర్నర్ సిఫారసులతో విజయరాజుపై వేటు

# స్థానిక అర్చకులు, వేదపండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలి

-సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి.



4లో

# దురహంకారంతో నియంతలా వ్యవహరిస్తున్నారు

చంద్రబాబుపై జగన్ ధ్వజం

వ్యవస్థీకృత నేరాల కింద చంద్రబాబునే అరెస్ట్ చేయాలని వెల్లడి

తప్పులను ఎత్తిచూపుతున్న యువతను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణ



అమరావతి నవంబర్ 9ఆంధ్ర ప్రగతి:
వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ధ్వజమెత్తారు. గత 40 ఏళ్లుగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడున్న చంద్రబాబు ఈనాటికీ అదే చేస్తున్నాడని విమర్శించారు. ఎదుటివారిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన కుంభకోణాలు బయటపడుతున్నాయని, తన అవినీతి బయటికివస్తోందని, తన పాలనా వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతున్నారనే దురహంకారంతో ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని జగన్ పేర్కొన్నారు. **మిగతాది 2లో...**

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల రెండో జాబితా విడుదల..

అమరావతి నవంబర్ 9ఆంధ్ర ప్రగతి:
ఏపీలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల రెండవ జాబితాను విడుదల చేసింది. 59 మందితో ఈ జాబితా విడుదల అయింది.

అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మైనార్టీ అఫైర్స్ ) క్యాబినెట్ ర్యాంక్ - మహమ్మద్ షరీఫ్ ( నర్సాపురం- టీడీపీ)
అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్) క్యాబినెట్ ర్యాంక్ - చాగంటి కోటేశ్వరరావు
ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - కూడిపూడి సత్తిబాబు (రాజమండ్రి - టీడీపీ)
ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - మాల సురేంద్ర (అనకాపల్లి - టీడీపీ)
ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - రోనంకి కృష్ణం నాయుడు (నరసన్నపేట - టీడీపీ)
ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్- పీవీజీ కుమార్ (మాడుగుల - టీడీపీ)
ఏపీ కురుబ - కురుమ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - దేవేంద్రప్ప (ఆదోని - టీడీపీ)
ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - ఆర్ సదాశివ (తిరుపతి - టీడీపీ)
ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - సావిత్రి (అడ్వొకేట్ - బీజేపీ)
ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి (శ్రీకాకుళం - జనసేన )
ఏపీ వాల్మీకి - బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - కప్పట్రాల సుశీలమ్మ (ఆలూరు - టీడీపీ)
ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - సీఆర్ రాజన్ (చంద్రగిరి - టీడీపీ)
ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - నరసింహ యాదవ్ (తిరుపతి - టీడీపీ)
ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు (రేపల్లె - జనసేన)
ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - వీరంకి వెంకట గురుమూర్తి (పామర్రు - టీడీపీ)
ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ - గండి బాబ్జి (పెందుర్తి - టీడీపీ)
ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి రెంటిచింతల - ( మాచర్ల - టీడీపీ)
ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు - నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి - టీడీపీ)
ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ - జీవి రెడ్డి (మార్కాపురం - టీడీపీ)
ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ - మన్నవ మోహన్ కృష్ణ ( గుంటూరు వెస్ట్- టీడీపీ)
ఏపీ కల్చరల్ కమిషన్ - తేజస్వి పొడపాటి ( ఒంగోలు- టీడీపీ)
ఏపీ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి (కోవూరు - టీడీపీ)
ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి - టీడీపీ)
ఏపీ గ్రంథాలయ పరిషత్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు (నరసరావుపేట - టీడీపీ)
ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - దేగల ప్రభాకర్ (గుంటూరు ఈస్ట్ - టీడీపీ)
ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు (కేకే చౌదరి - కోడూరు - టీడీపీ)
ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు (జనసేన )
ఏపీ రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - ప్రగడ నాగేశ్వర రావు (యలమంచిలి - టీడీపీ)
ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ - మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ( ఒంగోలు - టీడీపీ)
ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ - ఆనం వెంకటరమణా రెడ్డి (నెల్లూరు రూరల్ - టీడీపీ)
ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ - రఘురామ రాజు గొట్టిముక్కల (విజయవాడ సెంట్రల్ - టీడీపీ)
ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ - సావల దేవదత్ (తిరువూరు - టీడీపీ)
ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రావి వెంకటేశ్వర రావు (గుడివాడ - టీడీపీ)
ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - కావలి గ్రీష్మ (రాజాం - టీడీపీ)
ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు ఛైర్మన్ (దొన్ను దొర - టీడీపీ(విజయనగరం జోన్ ), రెడ్డి అప్పలనాయుడు - జనసేన(విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ), పోలా నాగరాజు - టీడీపీ( కడప జోన్ )
ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలత (చీరాల - టీడీపీ)
ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాలకృష్ణ (పామర్రు - టీడీపీ)
ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్ (విశాఖపట్నం సౌత్ - టీడీపీ)
స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ( విజయవాడ వెస్ట్ - టీడీపీ)
అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలాడ ( అమలాపురం - టీడీపీ)
అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - టీసీ వరుణ్ (అనంతపూర్ - జనసేన)
అన్నమయ్య అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి (కోడూరు - టీడీపీ)
బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు (బాపట్ల - టీడీపీ)
బొబ్బిలి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు (బొబ్బిలి - టీడీపీ)
చిత్తూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - కే. హేమలత (చిత్తూరు - టీడీపీ)
కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి (కాకినాడ - జనసేన )
కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు (కర్నూలు - టీడీపీ)
మచిలీపట్టణం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ (మచిలీపట్నం - బీజేపీ)
నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (నెల్లూరు రూరల్ - టీడీపీ)
రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - బొడ్డు వెంకటరమణ చౌదరి (రాజానగరం - టీడీపీ)
శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ (శ్రీకాకుళం - జనసేన )
విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్ (విశాఖపట్నం ఈస్ట్ )
ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్ (నంద్యాల టీడీపీ)
ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - డి. రాకేష్ (విజయవాడ వెస్ట్ - టీడీపీ)
ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన )
ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు (నరసాపురం - జనసేన)
ఏపీ మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి (తాడికొండ - టీడీపీ)
ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ (ఒంగోలు - జనసేన )
ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్ (అరకు వ్యాలీ - టీడీపీ)

## డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాల్సిందే

(మొదటి పేజి తరువాయి)

అలాగే డ్రగ్స్ మాఫియాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను కోరారు.కాగా, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం డ్రగ్స్‌తో పాటు గంజాయి కట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే.. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా రాష్ట్రస్థాయిలో యాంటీ నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్), జిల్లాకొకటి చొప్పున మొత్తం 26 నార్కొటిక్స్ కంట్రోల్ సెల్స్ ఏర్పాటుకు మంత్రివర్గం ఉపసంఘం ఆమోదం తెలిపింది. డీజీపీ పర్యవేక్షణలో ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో ఏఎన్‌టీఎఫ్ ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు.. ఇక, మరోసారి డిప్యూటీ సీఎం డ్రగ్స్‌పై ట్వీట్ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం.. తర్వాత డ్రగ్స్, గంజాయి కట్టడిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడవుతున్నది.

## దురహంకారంతో నియంతలా వ్యవహరిస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)

వ్యవస్థీకృత నేరాల కింద అరెస్ట్ చేయాల్సి వస్తే చంద్రబాబునే అరెస్ట్ చేయాలని అన్నారు. సోషల్ మీడియా వేదికగా గొంతు విప్పుతున్న వారిని, ముఖ్యంగా చంద్రబాబు తప్పులను ఎత్తిచూపుతున్న యువతను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని వివరించారు. "దాదాపు అన్ని పేపర్లు చంద్రబాబు చేతిలోనే ఉన్నాయి. కాస్తో కూస్తో ప్రజా సమస్యలపై గొంతు విప్పే టీవీలను కూడా వ్యవస్థీకృతంగా దెబ్బతీశారు. కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తెచ్చి ఆ టీవీల ప్రసారాలను ప్రజలకు చేరనివ్వకుండా అడ్డుకున్నారు. ఇక చంద్రబాబుకు కొరుకుడుపడనిది ఒకే ఒక్కటి... అదే... సోషల్ మీడియా. అందుకే చంద్రబాబు ఇంతగా బరితెగిస్తున్నారు. ప్రజలకు మంచి చేసి కాకుండా, అబద్ధాలు చెప్పి అధికారంలోకి రావాలని, అధికారంలోకి వచ్చాక దాన్ని ఇలాగే నిలబెట్టుకోవాలన్నది చంద్రబాబు సిద్ధాంతం. ఇందుకోసం చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టిస్తారు... దాన్ని తన ఎల్లో మీడియా ద్వారా వేగంగా వ్యాప్తి చేస్తారు. దానిమీదనే పార్టీ నేతలతో మాట్లాడిస్తారు. దత్తపుత్రుడిని, ఇతర పార్టీలో ఉన్న తన అనుకూల వ్యక్తులను కూడా దీనికోసం వాడుకుంటారు. దీనికి మరిన్ని అసత్యాలు జోడించి, తన కొడుకు లోకేశ్ ద్వారా సోషల్ మీడియాలో విష ప్రచారం చేయిస్తారు. వాళ్లే ఆరోపణలు చేస్తారు, వాళ్లే విచారణ చేస్తారు, వాళ్లే శిక్షలు విధిస్తారు. ఎప్పుడో రెండేళ్ల కిందట మా అమ్మ కారు టైరు పేలిపోతే, ఆ ఘటన ఇప్పుడే జరిగినట్టుగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది నువ్వు కాదా? దీన్ని ఖండిస్తూ మా అమ్మ లేఖ రాస్తే దాన్ని కూడా ఫేక్ లెటర్ అంటూ ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య కాదా? దాంతో మా అమ్మ వీడియో సందేశం ఇస్తూ మీ తీరును దుయ్యబట్టింది" అంటూ జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు.

## ఏపీ అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజు సస్పెన్షన్

అమరావతి నవంబర్ 9ఆంధ్ర ప్రగతి:




ఏపీ ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై సస్పెన్షన్ వేటు పడింది. గవర్నర్ ఆదేశాల నేపథ్యంలో, ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. సెక్రటరీ జనరల్ ఢిల్లీలో ఉన్న సమయంలో, ఆయన పేరుతో డీజీపీ కార్యాలయానికి విజయరాజు లేఖ రాసినట్టు గుర్తించారు. గత అసెంబ్లీ చీఫ్ మార్షల్ దియో ఫిలస్ పై అసెంబ్లీలో ఎలాంటి రిమార్కు లేదని విజయరాజు ఆ లేఖలో పేర్కొన్నారు. అప్పటికే దియో ఫిలస్ పై చర్యలు తీసుకోవాలని నివేదిక వచ్చినప్పటికీ, విజయరాజు డీజీపీకి లేఖ రాయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.తన పేరు మీద లేఖ రాయడం, దియో ఫిలస్ సత్ప్రవర్తనతో కూడిన వ్యక్తి అని విజయరాజు పేర్కొనడం పట్ల అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆ మేరకు నివేదికను గవర్నర్ కు పంపించారు. గవర్నర్ సిఫారసుల మేరకు అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి విజయరాజుపై వేటు వేశారు.

# భవిష్యత్ అంతా టూరిజందే






ఆంధ్ర ప్రగతి శ్రీశైలం, నవంబర్ 09:
రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో "సీ ప్లేన్" ప్రవేశపెట్టడం అద్భుతమైన ఆవిష్కరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం శ్రీశైలం పాతాళగంగ రోప్ వే ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... శ్రీశైలం ఇదోక దివ్య క్షేత్రం. పరమశివుని 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలం ఒకటి. ఈ ఒక ముఖ్యమైన సీప్లేన్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభించడం జరిగింది. ఇది చాలా అదృష్టంగా భావిస్తున్నా. ఇదొక వినూత్నమైన కార్యక్రమం. ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్లో ప్రయాణం చేయడం అద్భుతంగా ఉంది. శ్రీశైలం దక్షిణ భారతదేశంలో ఈ ప్రముఖ దేవాలయాన్ని దక్షిణకాశీగా పిలుస్తారు. మల్లికార్జునస్వామి భ్రమరాంబదేవి స్వయంభువులుగా కొలువై ఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం విశ్వాసం. ఇక్కడ దర్శనం చేసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి వస్తుంది. పరమ పవిత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో సీ ప్లేన్ ప్రారంభమై... మరొక దివ్య క్షేత్రం శ్రీశైలంలో దిగడం అదృష్టంగా భావిస్తున్నాం. ఒక మంచి ప్రదేశం ఒక అద్భుతమైన దృశ్యాలు చూస్తూ 40 నిమిషాల్లో విజయవాడ నుండి శ్రీశైలం చేరుకున్నాం. హెలికాప్టర్లు విమానాల్లో తిరిగిన దానికన్నా నాకు ఇది ఒక కొత్త అనుభూతి. శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకునేందుకు.. సాధారణ రోజుల్లో ఒక 25 వేల మంది వస్తున్నారు. వీకెండ్స్ లో అయితే 70 వేల వరకు, ముఖ్యమైన రోజులలో 1.50 లక్షల మంది సందర్శకులు వస్తున్నారు. ఇక్కడ పర్యటకానికి చక్కటి వనరులున్నాయి. ట్రాఫిక్ జాము, రోడ్లు సరిగా లేని పరిస్థితి, రెండు మూడు రోజులు ఉండడానికి వసతి ఇబ్బందులు ఉన్న పరిస్థితి. వీటిని అధిగమించి ఒక దివ్య క్షేత్రంలో ఒక అనుకూలమైన ప్రదేశం ఇది. పర్యాటక రంగాన్ని ప్రమోట్ చేయాలి. తుమ్మల బైలు టైగర్ సఫారీ తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. శ్రీశైలం అడవి ప్రాంతం వన్యప్రాణుల అభయారణ్యంలో ఉంది. ఇక్కడ పులులు, చిరుతపులులు ఇతర అడవి జంతువులు చాలా ఉన్నాయి. పర్యాటకులకు ఆసక్తి కలిగిస్తాయి. శ్రీశైలం డ్యాం నిండినప్పుడు నీరు వదిలితే పర్యాటక విహార యాత్రలో ఇదొక ఆహ్లాదకరమైన సన్నివేశం. దట్టమైన అడవుల మధ్యలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడ అక్కమహాదేవి గుహలు, చెంచుమహాలక్ష్మి గుడి, మ్యూజియం, సాక్షి గణపతి గుడి, శివాజీ గుడి లాంటి ఎన్నో క్షేత్రాలు కలిపి శ్రీశైలంలో పర్యాటకం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి. ఇలాంటి వాతావరణం మరెక్కడా దొరకదు. తిరుమల, శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రాలు ప్రశాంత వాతావరణంలో ప్రకృతి ఒడిలో జీవిత కాలాన్ని మరింత పెంపొందిస్తాయి.

2014-15 లో రూ. 47 కోట్లతో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని ముందుకు వెళ్లాం. రథాలు తిరగడానికి రోడ్లు వెడల్పు చేసాం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేశాం. రోప్ వే తీసుకొచ్చాం. కానీ గత ఐదు సంవత్సరాలు అభివృద్ధి సాగలేదు. దోర్నాలలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఉంది. అక్కడ జంగిల్ హోం కాటేజ్ లు అడ్వెంచర్ కార్యక్రమాలు ఎడ్యుకేషన్ నేచర్ పార్క్, కిడ్స్ పార్క్, మినీ జిమ్, ఆర్చరీ లాంటి అనేకమైన కార్యక్రమాలు ఉన్నాయి. ప్రకృతి పరంగా అనేక కార్యక్రమాలు చేయడానికి అనుకూలమైన ప్రదేశం ఇది. తుమ్మలబైలు నల్లమల జంగిల్ సఫారీ. తుమ్మలబయలు, రోళ్లమడుగు లోని జంగిల్, టైగర్ సఫారీ లాంటి నిర్మాణాలు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మరింత పర్యాటక, అధ్యాత్మిక శోభను అందిస్తామన్నారు.

నల్లమల అభయరణ్యంలో ప్రకృతి ఒడిలో, వన్యప్రాణులను సంరక్షించుకుంటూ.. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం. శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిటీ ఏర్పాటు చేస్తాం. మంత్రులు పవన్, ఆనం, దుర్గేశ్, జనార్ధన్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అటవీ, దేవాదాయ శాఖ సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా నివేదిక తెప్పించుకొని ముందుకెళ్తాం. శ్రీశైలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా మంచి నివాస యోగ్యమైన ప్రాంతంగా, ఎడ్యుకేషన్ హబ్ గా.. అభివృద్ధి చేస్తాం. శ్రీశైలం తోపాటు.. 13వ శతాబ్దం నాటి గ్రాండ్ కెనాన్ ఆఫ్ ఇండియాగా ప్రపంచ ప్రసిద్ధి ప్రాంతం అయిన గండికోటను.. మరింత అభివృద్ధి చేస్తాం. ద్రావిడ ఇండో ఇస్లామిక్ పర్షియన్ వాస్తు కలలకు మారుపేరు అయిన గండికోటలో.. సాహస కార్యక్రమాలకు మంచి అవకాశాలు ఉన్నాయి. కేంద్ర పర్యాటక శాఖ సహకారంతో.. గండికోట పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. గండికోట ప్రపంచంలోనే టాప్ 10 లో ఉంది. గండికోటను అభివృద్ధి చేస్తే సుందర పర్యాటక ప్రాంతంగా మారుతుంది. గండికోటలో కూడా సీప్లేన్ కార్యకలాపాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అమరావతి- శ్రీశైలం వరకు ఇవాళ సీప్లేన్ ట్రయల్ రన్ జరిగింది.. మార్చి నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తాం. కేంద్ర సహకారంతో సీప్లేన్ కార్యకలాపాలు విస్తృతం చేస్తాం. పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చాం. గండికోట, శ్రీశైలం, లంబసింగి, ఋషికొండ, కాకినాడ, తిరుపతి.. ఇవన్నింటినీ కూడా కలుపుతూ టూరిజంను అభివృద్ధి చేయగలిగితే.. రాష్ట్రాన్ని టూరిజం పరంగా.. ప్రపంచానికే ఒక డెస్టినేషన్ గా తయారు చేయవచ్చు. రాబోయే రోజుల్లో పర్యాటకం కోసం మనం వేరే ప్రాంతాలకు పోవడం కాకుండా.. వేరే ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాష్ట్రాన్ని ఒక టూరిజం డెస్టినేషన్ గా తయారు చేస్తాం.

నా జీవితంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా.. బాధ్యతలు చేపట్టడం జరిగింది. మొన్నటి వరకు రాష్ట్రలో జరిగిన పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని శాఖలు, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. మొత్తంగా విధ్వంసం జరిగింది. బ్రాండ్ ఏపీ ఇమేజ్ దెబ్బతింది. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గెలవాలని ఆశించాం. ప్రజలు గెలిచారు. మన ప్రభుత్వం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభం అయింది. అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్ళు. ఒకవైపు గతంలో జరిగిన నష్టాన్ని.. పూడుస్తూనే అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నాం. అభివృద్ధి చేస్తే సంపద వస్తుంది. సంపద సృష్టితో సంక్షేమం అమలు అవుతుంది. ప్రజలు ఇచ్చిన ఆక్సిజన్ తో.. వెంటిలేటర్ లపై నుండి కొలుకున్నాం.

ప్రస్తుతం రాష్ట్రములోని అన్ని రిజర్వాయర్లు 93 శాతం నీటిని నింపుకొని పుష్కలంగా ఉన్నాయి. నదుల అనుసంధానంతో రాష్ట్రంలో అన్ని రకాల వనరులను అభివృద్ధి చేయవచ్చు. పెన్నా గోదావరి వంశధార కలపాలని కృషి చేస్తున్నాం. పోలవరంలో 990 కోట్లతో మరల పార్లర్గా డయాఫ్రమ్ వాల్ కడుతున్నాం. రాయలసీమకు గోదావరి నీరు వస్తే పెద్ద మార్పు అవుతుంది. త్వరలోనే శుభవార్త చెబుతా. రాయలసీమకు ఉన్న వనరులు ఎక్కడా లేవు. సోలార్, విండ్, జల విద్యుత్ అభివృద్ధికి అవకాశం. కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక వాడలతోపాటు డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ప్రపంచానికే డ్రోన్ వినియోగము, పైలట్స్ ఇక్కడే తయారవుతారు. రాయలసీమలో ఇండస్ట్రీ పరంగా అన్ని రకాల వనరులున్నాయి. అందుకు తగ్గట్టు నీటి అవసరాలు కూడా ఉన్నాయి. నీటి అవసరాలను తీర్చేందుకు తగిన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికా ప్రకారం రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. 1995 సీఎం అంటే.. ఎలా ఉంటాడో ఇపుడు చూపిస్తాం.ఈ పాత్రికేయుల సమావేశంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరుచరితారెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 10 నవంబర్ 2024

# జాతీయ విద్యా దినోత్సవ వ్యాసరచన పోటీలు

**-నిర్వహణ నందాల ఐఎంఏ, లయన్స్ క్లబ్. -11వ తేదీ బహుమతి ప్రధానం.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త నిర్వహణలో శనివారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. "మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం- సందేశం" అన్న అంశంపై 90 నిమిషాలు కేటాయించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న 200 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, కళారాధన యువజన విభాగం అధ్యక్షులు పత్తి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు రెండు స్పెషల్ జ్యూరీ బహుమతులకు విజేతలను ఎంపిక చేసి 11వ తేదీ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులుగా దేశ నాయకుల పుస్తకాలు, జ్ఞాపికలు,బహుమతి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మధుసూదన్ రావు నిజాముద్దీన్ స్పాన్సర్ చేసి సహకారం అందించారు.

# కార్తిక మాసం విశిష్టతపై ధార్మిక ప్రవచన సప్తాహం

**-13వ తేదీ నాలుగు కేంద్రాలలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు.**

**-15వ తేదీ రెండు కేంద్రాలలో కార్తిక దీపోత్సవం.**

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు నవంబర్ 09:





కార్తిక మాస విశిష్టతపై కర్నూలు జిల్లా, మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు ధార్మిక ప్రవచకులచే ధార్మిక ప్రవచన సప్తాహం, ప్రతిరోజు శివస్తోత్రనామ భజనలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను, బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 13వ తేదీ కల్లూరు మండలం, పర్ల ఎస్సీ కాలనీ, గూడూరు లోని ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం, నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీలలోని శ్రీ చెన్నకేశవస్వామి, రామాలయం నందు మంగళ కైశిక ద్వాదశి వేడుకలు, మరియు 15వ తేదీ ఓర్వకల్లు మరియు ఆళ్ళగడ్డ నందు కార్తిక దీపోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఋగ్వేద మరియు జ్యోతిష్య పండితులు విరివింటి ఫణి శశాంక శర్మ, ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి. ఎన్. కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, కె.వెంగళ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు దమాం సురేశ్, ఎ.రమేశ్ శెట్టి, కొమ్ముచెరువు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం కోశాధికారి చిత్రాల వీరయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ

**-శ్రీశైలంలో కార్తీక దీపాలు వెలిగించి మల్లన్నను దర్శనం చేసుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**-నంద్యాల జిల్లా అభివృద్ధి చెందేలా దీవించాలని శ్రీశైలం శనగల బసవన్న చెవిలో చెప్పుకుంటున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**





ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 09: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో శనివారం తెల్లవారుజామున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. కార్తీక మాసం కావడంతో ఎంపీ శబరి శ్రీశైలం ఆలయ ప్రాంగాణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీశైలంలోని శనగల బసవన్న ( నంది విగ్రహం ) చెవిలో తమ కోరికలు తెలుపుకుంటే నెరవేరుతాయన్న నమ్మకంతో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధి చెందేలా దీవించాలని శనగల బసవన్న చెవిలో ఎంపీ శబరి చెప్పుకున్నట్లు చెప్పారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ అధికారులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో శేష వస్త్రంతో సన్మానం చేసి, స్వామి అమ్మవార్ల పటం, అభిషేకం లడ్డు అందించి ఆశీర్వదించారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం.!

**-గోస్పాడు లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.**





ఆంధ్ర ప్రగతి గోస్పాడు నవంబర్ 09:
నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తమ తోటి విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

ఆంధ్ర ప్రగతి రుద్రవరం నవంబర్ 09:




రుద్రవరం మండలంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2006- 2007 బ్యాచ్ 10 వ తరగతి పూర్వ విద్యార్థులు తమ తోటి చదివిన స్నేహితురాలి పిల్లలకి 50 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే రుద్రవరం గ్రామానికి చెందిన జయలక్ష్మి కొన్ని రోజుల క్రితం చనిపోయినది అది తెలుసుకున్న స్నేహితులు వారి పిల్లలకు తమ వంతుగా 50 వేలు ఆర్థిక సహాయం పిల్లల సంరక్షుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా తమ తోటి స్నేహితులకు ఆపద సమయంలో అండగా ఉన్నామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనీల్ గఫూర్, మస్తాన్, హుస్సేన్, బాల చౌడయ్య, పాములేటి, నరసింహ, ఇడమడక జగన్, వెంకటరమణ, నాగేంద్ర, జగనాథ్, సురేంద్ర చంద్రశేఖర్, కాశీం..తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటం.!

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టీ, రమేష్ కుమార్ పిలుపు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
సిపిఎం పార్టీ నంద్యాల మండలం మూడవ మండల మహా సభ నంద్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ రత్నమయ్య అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక ధరలు నిరుద్యోగం ఆకలి దారిద్రంలో భారతదేశ నూట ఐదవ స్థానంలో ఉందని ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి జమిలి ఎన్నికలు ప్రజల మధ్య చీలిక తేవడానికి మతం పేరుతో రాజ్యమేలుతున్నారని తెలిపారు రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం మద్యంతో ప్రజలను బాగా తాగించి లాభాలు పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఇసుక ఇప్పటికి అందని పరిస్థితి ఉందని సూపర్ సిక్స్ పథకాలు కోతలు పెట్టడానికి ప్రయత్నిస్తారని తెలిపారు అనంతరం మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు ఆందోళనలు ఉద్యమ నిర్మాణాన్ని నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించడం జరిగింది ప్రభుత్వం వరి కోతలు ప్రారంభం అవుతున్నాయి కాబట్టి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, మండలంలో ఇళ్ల స్థలాలు లేని వాళ్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని కొత్తగా నిర్మించిన కాలనీలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని మహాసభ తీర్మానం చేయడం జరిగింది సింగవరం ఈర్నపాడు భూ సమస్యలపై ఆందోళన నిర్వహించాలని తీర్మానించారు పెట్టుబడి సహాయం రైతులకు అందించాలని తీర్మానించారు. ఈ మహాసభలో పార్టీ మండల కమిటీ నీ ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా వి. బాల వెంకట్ ను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా రత్నమయ్య రామయ్య, తిరుపతయ్య, నిర్మలమ్మ, వలి, యూసుఫ్, సాంసన్, శ్రీనివాస గౌడ్, కృష్ణ, సునీత, జయన్న లను ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో పార్టీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కొత్తూరు టెంపుల్ కు బయుదేరిన అన్నదాన రథం



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
కొత్తూరు సుబ్బారాయుడు ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా రొండో ఆదివారం అన్న ప్రసాద పంపిణీ చేయడానికి నంద్యాల పట్టణం లోని ఎన్జీవోస్ కాలనీ వాసులు శనివారం సాయంత్రం ప్రత్యేక వాహనం లో బయలు దేరారు..కొత్తూరు లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం వరకూ దాదాపు 2వేల మందికి ఉచిత ప్రసాద వితరణ జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు..కొత్తూరు ఆలయ ఈఓ రామకృష్ణ,ప్రధాన పూజారి కంప మల్ల సుబ్బా సత్య నారాయణ స్వామి సహకారంతో నాలుగేళ్లు ఈవేడుకను జరిపామని ఈప్పటికి 8వేలమంది కి ఉచిత ప్రసాద వితరణ జరేగివుంటుందని ఈప్పుడు మరో 2వేల మందికి ఉచిత ప్రసాద వితరణ జరిగే అవకాశం ఉందని దాతలు ఎన్ హెచ్ శంకర రెడ్డి,గోవింద రెడ్డి,చింత కుంట రవి, బోయల కుంట నారాయణ రెడ్డి, పొన్నపురం సుబ్బయ్య, నాగేష్ తదితరులు తెలిపారు.

# నంద్యాలలో మౌలానా ముస్తాక్ అహ్మద్ అభిమానుల సంబరాలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
నంద్యాల పట్టణం గాంధీ చౌక్ నందు టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ కు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రషీద్, సీనియర్ మైనార్టీ నాయకులు ఖాజా మౌలానా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని పాటిస్తూ అదేవిధంగా రాష్ట్రం నలుమూలల మైనార్టీల్లో వైసిపి ప్రభుత్వ సాగించిన రాక్షస పాలనను అలాగే మైనార్టీల మీద జరిగిన అనేక దాడులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల్లో తీసుకెళ్తూ ప్రతినిత్యం ప్రజల్లోనే ఉంటూ తెలుగుదేశం పార్టీ ని రాష్ట్రంలో అధికారంలో తెచ్చేవిధంగా తనవంతు కృషి చేసినందుకు రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహమ్మద్ కు సముచితమైన స్థానాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రంలో టీడీపీ నాయకులు ఇస్మాయిల్ సత్తార్ అబ్దుల్ హమీద్ , అబ్దుల్ రెహమాన్ మా భాష సత్తారు సద్దాం నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూఖ్ సహకారంతో
# నంద్యాల ఉర్దూ హబ్ గా మార్చుతా.!

**-నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**
**-ఉర్దూ సాహిత్య కమిటి కార్వానే ఉర్దూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన “ఉర్దూ డే”**





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
నంద్యాల ఉర్దూ సాహిత్య కమిటి కార్వాన్-ఎ-ఉర్దూ ఆధ్వర్యంలో స్థానిక నేషనల్ పీజీ కళాశాలలో “ఉర్దూ డే” ఘనంగా నిర్వహించారు. కార్వానే ఉర్దూ చీఫ్ ప్యాట్రాన్ డా.ఎస్.యం.డి నౌమన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వ్యాఖ్యత గా సి. అబ్దుల్ అజీజ్, ఆంజద్ షరీఫ్ వెవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో ఇంత ఘనంగా ఉర్దూ డే జరిపి ఉర్దూ ఔన్నత్యాన్ని పెంచే విధంగా నంద్యాలలో జరుపటం గర్వంగా ఉందని, తన తండ్రి మైనార్టీ శాఖామాత్యులైన ఫరూఖ్ సహకారంతో ఉర్దూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నంద్యాలలో ఉర్దూ కళాశాల స్థాపించి ఉర్దూ భాషాభివృద్ధికి ఎనలేని సేవ చేస్తున్న నేషనల్ విద్యా సంస్థల అధినేత డా.ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ కు రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మకమైన “ఉర్దూ ఐకాన్” బిరుదు ప్రకటించారు. డా.ఇంతియాజ్ గారు అస్వస్థత వల్ల రాలేకపోయారు. కార్వానే ఉర్దూ టీం ఆయన నివాసం వద్దకు వెళ్ళి మెమోంటో, శాలువా ,ప్రశంసా పత్రం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా.నౌమన్ మాట్లాడుతూ తాను అధ్యక్షతన ఇంత గోప్పంగా ఉర్దూ భాషా దినోత్సవం జరగటం ఆనందంగా ఉందని, ఉర్దూ మనసులను, మమకారాలు కలిపే



గొప్ప ఆత్మీయ భాష అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి నింపిన భాషా అన్నారు. జమాఆతె ఇస్లామి హింద్ నంద్యాల శాఖ అధ్యక్షులు, కార్వానే ఉర్దూ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ కార్వానే ఉర్దూ ఆధ్వర్యంలో ప్రదానం చేసిన ‘ఉర్దూ రతన్’ చాలా పారదర్శకంగాను, విద్యార్థులకు ఇచ్చిన మెడల్స్



ప్రతిభావంతులకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా కార్వానే ఉర్దూ తరుపున డిమాండ్ చేస్తూ ఆ.ప్ర లోగోలో ఉర్దూ కు చోటు దక్కాలని, ఉర్దూ విశ్వవిద్యాలయానికి నిధులిచ్చి జీవకళ నింపాలని కోరారు. హస్మద్దీన్ మాట్లాడుతూ పార్లమెంటులో జాతీయ గీతంగా నిలువటానికి ఒక్క ఓటుతో ఓడిన ‘సారే జహాసె అచ్చా హిందుసుతా హమారా’ గీతమని, అల్లమా ఇగ్బాల్ భారత ఉపఖండంలో మరణించిన పక్కా భారతవాసి అన్నారు. తమీమ్, సలాముల్లా, అమ్జద్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అపూటా వ్యవస్థాపక అధ్యక్షులు ఖాజాహూసేన్, ఉర్దూ ఎంతో అబ్దుల్ ఖాదర్, అపుట రాష్ట్ర అధ్యక్షులు నూర్ మోహీద్దీన్ ప్రసంగించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేసారు. మీడియా ద్వారా ఉర్దూ భాషా కు సేవ చేస్తున్న సిటీ కేబుల్ సి.యం.బాషాకు, అబ్దుల్ సలాం కు సన్మానించారు. ఓటు ఆఫ్ థాంక్స్ షమీమ్ బాను తెలుపుతూ ప్రోగ్రాం ను జాతీయ గీతం తొ ముగించారు. ఈ కార్యక్రమంలో కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్, ఉర్దూ డెప్యూటి విద్యాధికారీ హస్మద్దీన్, ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫీజ్ అమ్జద్ బాషా సిద్దీఖీ, కౌన్సిలర్ ఎస్.యండి.తమీమ్, కోఆపరేషన్ మెంబర్ సయ్యద్ సలాముల్లా తదితర కవులు, ఉర్దూ సాహిత్య ప్రియులు, అధ్యాపకులు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అలగనూరు రిజర్వాయర్కు పడ్డ
## గండిని పూడ్చి వేయాలి



ఆంధ్ర ప్రగతి మిడుతూరు నవంబర్ 09:
అలగనూరు రిజర్వాయర్ గండి నిర్మాణం సత్వరమే పూర్తి చేసి రైతులకు సాగు తాగునీరు అందించి రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న జిల్లా సమితి సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గడివేముల మండలం మిడుతూరు మండలంలో జీపు ప్రచార జాత నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం నుండి మిత్తూరు మండలంలో ప్రవేశించి తలముడిపి రోల్లపాడు జలకనూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న జిల్లా సహాయ కార్యదర్శి కే. భాస్కరు.పి క్కిలి వెంకటేశ్వర్లు జలకనూరు గ్రామంలో రైతుల నిర్దేశించి మాట్లాడుతూఅలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిపోయి నాలుగు సంవత్సరాలు దాటిన గత పాలకుల నిర్లక్ష్యమా అని రైతులను పట్టించుకోకపోవడంతో ప్రాజెక్టులు ఇరిగేషన్ను పక్కనపెట్టి కేవలం బటన్ నొక్కి కార్యక్రమం చేయడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గత నెలలో అలగనూరు రిజర్వాయర్ నుసందర్శించి 34 కోట్ల రూపాయలు ప్రతిపాదన పంపారని తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడ్జెట్ కేటాయించి రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు వీటితోపాటు నందికొట్కూరు పట్టణానికి త్రాగునీటికి 120 కోట్లు గతంలో నిధులు మంజూరు చేసిన గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా నందికొట్కూరు పట్టణానికి రిజర్వాయర్ ద్వారా తాగునీరు అందలేదన్నారు. అందువలన కట్ట నిర్మాణం పూర్తయిన వెంటనే నందికొట్కూరు ప్రాంతానికి త్రాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అబ్రహం భాష సోమన్న మా భాష రైతులు కురువ పెద్ద రాముడు వడ్డే శ్రీనివాసులు శాలు భాష షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట కోఆర్డినేటర్‌గా విడదల రజిని..



అమరావతి నవంబర్ 9ఆంధ్ర ప్రగతి:
మాజీ మంత్రి విడదల రజినీకి వైసీపీ అధినేత జగన్ కీలక పదవి కట్టబెట్టారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట కోఆర్డినేటర్‌గా రజినిని నియమించారు. అదే విధంగా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్తగా వనమా బాలా వజ్రబాబుని నియమితులయ్యారు.
కాగా, గతంలో చిలకలూరిపేట నుంచి రజినీ ఎమ్మెల్యేగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు గుంటూరు పశ్చిమ సమన్వయకర్తగా ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

## స్థానిక అర్చకులు, వేదపండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలి

**-సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి.**

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 09:
రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత రెండవ ఆధ్యాత్మిక ఆలయంగా విరాజిల్లుతూ, ప్రముఖ శైవక్షేత్రంగా, అష్టాదశ పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీశైలం దేవస్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేద పండితులను మాత్రమే కొనసాగించి, తెలంగాణ, తమిళనాడు, కోస్తాంధ్ర అర్చకులు, వేద పండితులను బదిలీ చేయాలని, ఆ ఖాళీ స్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితుల తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శనివారం శ్రీశైలంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు.
ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం దేవాలయ పరిధిలో మొత్తం 63 మంది అర్చకులు, వేద పండితులు ఉద్యోగం చేస్తుండగా, స్థానికేతరులు 42 మంది కాగా, స్థానిక రాయలసీమ రీజన్ కు చెందిన



అర్చకులు, వేదపండితులు కేవలం 21 మంది మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి కి వినతి పత్రం ద్వారా వివరించారు. తెలంగాణ ప్రాంతం నుంచి 19 మంది, తమిళనాడు నాడు ప్రాంతం నుంచి ఒకరు, కోస్తాంధ్ర ప్రాంతం నుంచి 16 మంది , స్థానిక రాయలసీమ ప్రాంతం నుంచి కేవలం 21 మంది ఇలా మొత్తం 63 అర్చకులు, వేద పండితులు శ్రీశైలం దేవస్థానంలో ఉద్యోగం చేస్తున్నారని వివరించారు. ఇతర ప్రాంతం వారి వల్ల స్థానిక రాయలసీమ రీజన్ అర్చకులు, వేద



**శ్రీశైలంలో రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

పండితులకు అన్యాయం జరుగుతుందని, శ్రీశైలం దేవస్థానంలో స్థానిక రాయలసీమ అర్చకులు, వేద పండితులకే ఉద్యోగం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులను కోరారు.

## రూటా అధ్వర్యం లో ఘనంగా
## అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవం







ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
ప్రముఖ ఉర్దూ రచయిత కవి సర్ మెహమ్మద్ ఇఖ్బాల్ జయంతి ని పురస్కరించుకుని రియాసతి ఉర్దూ టీచర్స్ అసోషియేషన్ ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా శాఖా తరుపున నేషనల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ నంద్యాల ఎందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు పాల్గొన్నారు . అనంతరం విద్యా అభివృద్ధి విశేష కృషి చేసీన 10 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సారే జహాం సె అఛ్చా హిందుస్తాన్ హమారా అను గితం ను రచించిన మోహమ్మద్ ఇఖ్బాల్ గారు భారత దేశ విశిష్టతను చక్కగ నిర్వచించారని కోనాయాడాడు, ఉర్దూ భాషా అభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తున్న అందిస్తున్న అందిస్తానని తెలియచేశారు. రూటా తరుపున ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం అభినందనీయం అని కొనియాడారు. ఉర్దూ డి.ఐ. హస్ముద్దీన్ మాట్లాడుతు ఊర్దూ పాఠశాలలు, విధ్యార్థులు మరియు ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సభాముఖంగా తెలియచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మోమిన్ సైఫుల్లా మాట్లాడుతు ఉర్దూ బాషా తియ్యదనాన్ని మోహమ్మద్ ఇఖ్బాల్ గారు తన రచనల ద్వారా లోకానికి తెలియపరచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రూటా నాయకులు అబ్దుల్ కలాం,మోహమ్మద్ హనీఫ్, అఫ్జల్ బాషా, డి.యం.డి.యునూస్, మహబూబ్ బాషా, కె.కలిముల్లా, అబిద్ జిక్రియా అలి ఖాన్, రాష్ట్ర నాయకులు యం.వి.జమాన్, దస్తగిర్ బాషా, జాని బాషా,మస్తాన్ , నంద్యాల టిడిపి 6 వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 10 నవంబర్ 2024

# కోళ్ల వ్యర్థాలకు కేరాఫ్ అడ్రస్ గడిగరేవుల చేపల చెరువులు..!

- కుళ్లిన ప్రేగులు, కోళ్ల కాళ్ళు ఎక్కడికి పయనం.
- రాణి,మహారాణి టూ గడిగరేవుల.
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చోద్యం చూస్తున్న అధికారులు.
- ప్రజలు తినే చేపల పెంపకమా.? క్యాట్ ఫిష్ పెంపకమా.?
- నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి కలకత్తా...బెంగుళూరుకు తరలింపు.
- క్యాట్ ఫిష్ పెంపకంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం.
- మత్స్య శాఖ,కాలుష్య నివారణ ,భూగర్భ,జల వనరులు,
- రెవెన్యూ,పోలీస్ శాఖ చోద్యం చూస్తున్నారా.?
- రాక్షస చేపల చెరువుపై తనిఖీలు నిల్.
- టన్నుల కొద్దీ రవాణా  మామూళ్ల మత్తులో అధికారులు.
- చేపల చెరువుల పై అధికారులు దాడులు ఎందుకు చేయలేకపోతున్నారు.?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:**

నంద్యాల జిల్లాల్లో రాక్షస చేపలు క్యాట్ ఫిష్ చేపల పెంపకం జోరుగా సాగుతోంది.ప్రభుత్వం నిషేధించిన కొందరు అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ చేపల్ చెరువు పై కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.క్యాట్ ఫిష్ పెంపకం ను సుప్రీం కోర్టు నిషేదం విధించిన సంగతి తెలిసిందే.మనుషులు తినడానికి జల పుష్పాలు అంటూ నదుల్లో,చెరువుల్లో ,రిజర్వాయర్ లలో ఉండే చేపలను ఇష్టంగా తింటారు.చికెన్,మటన్ ధరలు పెరిగిపోవడంతో మాంసాహారులు తక్కువ ధరకు లభిస్తాయని చేపలను కొనుగోలు చేస్తున్నారు.ప్రజలు చేపలను ఎక్కువగా తింటున్నారని కొందరు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అర్జించాలని ప్రభుత్వం నిషేధించిన క్యాట్ ఫిష్ పెంపకాన్ని బహిరంగంగా విక్రయిస్తున్నారు.మనుషులు కొన్ని చేపలనే ఇష్టంగా తింటారు.చేపల్లో ఎన్నో రకాల చేపలు ఉన్న తక్కువ ధరకు దొరికే చేపలు కొనుగోలు చేయడం అలవాటైంది.తక్కువ ధరకు దొరుకుతున్నాయని రాక్షస చేపలైన క్యాట్ ఫిష్ చేపలను తిని అనారోగ్యాల పాలవుతున్నారు.క్యాట్ ఫిష్ చేపలు నల్లగా,భీతి గొలిపే విధంగా ఉంటాయి.క్యాట్ ఫిష్ చేపలు తింటే ప్రాణాలకే ప్రమాదం.పెద్ద తల,నోరు పెద్దగా ఉండి పెద్ద సైజ్ లో కనిపించే ఈ చేపలను క్యాట్ ఫిష్ అని కొందరు ఫంగస్ చేపలు అని పిలుస్తారు.క్యాట్ ఫిష్ చెరువుల్లో ప్రమాదవశాత్తు మనుషులు పడితే క్షణాల్లో తినివేసే రాక్షస చేపలు అంటున్నారు.పొరపాటున ఈ క్యాట్ ఫిష్ చేపలకు చేతి వ్రేళ్ళు  కొరికి పడేస్తాయి.నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి బెంగళూర్,కలకత్తా ప్రాంతాలకు భారీగా రవాణా జరుగుతున్న మాములు చేపలా,క్యాట్






ఫిష్ చేపలా అని అధికారులు తనిఖీలు చేస్తే ఒట్టు. చేపల చెరువుల యజమానులు లక్షలు సంపాదిస్తూ వివిధ శాఖల అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడంతో తనిఖీలు నిల్. చేపల చెరువు యజమానికి కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో యదేచ్ఛగా రవాణా సాగిస్తున్నారు.వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా పరిధిలో నీ గడిగరేవుల గ్రామంలో కొన్నేళ్ల క్రితం గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి మట్టి అవసరం పడింది.కొందరు రైతులు అప్పట్లో తమ పొలాల్లో మట్టిని గోరుకల్లు రిజర్వాయర్ కు ఇచ్చారు.భారీగా మట్టి తీయడంతో పెద్ద,పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.కుందూ సమీపంలో ఉండడంతో భీమవరం కు చెందిన ఒక చేపల చెరువు యజమానికి తెలిసింది.కుందూ పక్కన ఉండడం,చేపలు పెంచేడానికి నీటి వసతి ఉందని గ్రహించాడు.గ్రంలోని ఆ భూముల రైతులతో మాట్లాడుకొని చేపల చెరువులు పెట్టేందుకు అంగీకారం తీసుకున్నారు.ఖాళీ గంటలకు పెద్ద మొత్తంలో డబ్బులు వస్తుండడంతో చేపల చెరువు ఉంటే పలువురికి ఉపాధి అవకాశాలు వస్తాయని రైతులు ఒప్పుకున్నారు.భీమవరం కు చెందిన వ్యాపారి మొదట్లో ఒకరుగా వచ్చి తోటి వ్యాపారులను అక్కడినుంచి తెప్పించి పలు చెరువుల్లో చేపల పెంపకం చేపట్టారు.మనుషులు తినే మాములు చేపలు పెంచి వ్యాపారం చేస్తున్నారని మొదట్లో గ్రామ ప్రజలు అనుకున్నారు.ప్రతినిత్యం నంద్యాల నుంచి కుళ్లిన ప్రేగులు,కోళ్ల వ్యర్థాల,చెడిపోయిన మాంసం వ్యర్థాలు ఆటోల్లో భారీగా వస్తుండడంతో గ్రామ ప్రజలు ఎక్కడికి పోతున్నాయి అని వాకబు చేశారు. చేపల చెరువుకు వెళు తున్నాయని గ్రహించారు.నిత్యం నంద్యాల నుంచి చికెన్ సెంటర్ దుకాణాల్లో కొందరు తక్కువ ధరకు వ్యర్థాలను కిలో ఐదు,ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేసి గడిగరేవుల చేపల చెరువు కు తరలిస్తున్నట్లు సమాచారం.వ్యాపారం అధికం కావడంతో కుళ్లిన వ్యర్థాల వ్యాపారుల మధ్య పోటీ పెరిగింది.దీంతో నంద్యాలలో ఈ వ్యాపారాలు చేసే వారి మధ్య ఇటీవల పంచాయితీలు జరిగి ఏరియాలు పంచుకొని చికెన్ దుకాణాల యజమానులకు అడ్వాన్సులు సైతం ఇచ్చినట్టు తెలుస్తోంది.నంద్యాల నుంచి రోజు నూరు నుంచి రెండు వందల కేజీల వ్యర్థాలు వెళుతున్నట్టు సమాచారం.ప్రాణాంతకమైన ఈ పదార్థాలు ప్రాణాలకే ప్రమాదం.రోడ్డు వెంట దుర్గంధం వెదజల్లుతూ ,ప్రేగులు,కోళ్ల కాళ్ళు,విషపదార్థాలు ఉన్న ఈ వ్యర్థాలు చేపలకు మంచి ఆహారం.మాములు చేపలు ఇలాంటివి తినవని కేవలం క్యాట్ ఫిష్ చేపలు మాత్రమే తింటాయి అని తెలుస్తోంది. చేపల చెరువులో క్యాట్ ఫిష్ పెంచడం వల్ల పర్యావరణానికి హాని,భూగర్భ జలాలు కలుషితం కావడం, అంటు రోగాలు,చర్మ వ్యాధులు,క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంది.రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో క్యాట్ ఫిష్ తినడం వల్ల ఎందరో క్యాన్సర్ భారిన పడటాన్ని గుర్తించి సుప్రీం కోర్టు నిషేదం విధించింది.కుళ్లిన వ్యర్థాలు,కోళ్ల కాళు ్ళ,కుళ్లిన కళేబరాలు చేపలకు వేయడం వల్ల తక్కువ సమయంలో చేపలు పెద్దగా కావడంతో యజమానులకు లక్షల వర్షం కురుస్తుంది. చేపల చెరువులకు సాధారణంగా నీళ్ళు అవసరం.ఒక్కరూపాయి ఖర్చు లేకుండా,ప్రభుత్వ అనుమతులు లేకుండా కుందూ లో ప్రవహించే నీటిని మోటార్లు పెట్టీ చెరువులు నింపుకుంటున్నా అధికారులకు కనిపించదు. చేపల చెరువుల్లో నీటిని కొద్ది రోజులకు మార్చాల్సి ఉంది.కానీ కుళ్లిన,వాసన వస్తున్న ఆ నీటిని తిరిగి కుందూ లోనే కలుపుతున్నట్టు సమాచారం. చేపల చెరువు ఏర్పాటు వల్ల సమీపంలోని భూగర్భ జలాల పరిస్టి తలుచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది.ప్రాణాలకే ప్రమాదం అయిన దుర్గంధం తో వాతావరణ కాలుష్యం,భూగర్భ జలాలు,పర్యావరణ కాలుష్యము, అంటు రోగాలు ప్రబిలే అవకాశం కనిపిస్తుంది.చేపలు ఈ వ్యర్థాలు తింటూ ఒంటి నిండా రోగాలతో పెరుగుతాయి.వీటిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న చెక్ పోస్టులు ఉంటే అక్కడి సిబ్బందిని మ్యానేజ్ చేస్తున్నట్టు సమాచారం.నిత్యం ప్రాణాలు హరించే క్యాట్ ఫిష్,రాక్షస చేపలు తరలి వెళుతున్నా పర్యావరణ,భూగర్భ, మత్య శాఖ,రెవెన్యూ,పోలీస్ శాఖ తనిఖీలు చేయక పోవడం విశేషం.మరో వైపు విద్యుత్ శాఖ వారు కమర్షియల్ కనెక్షన్ ఇచ్చారో,రైతుల పేర్లు పెట్టీ విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారో అధికారులే చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నంద్యాల ప్రాంతంలో మరో చోట సైతం క్యాట్ ఫిష్ పెంపకం సాగిస్తున్నట్లు సమాచారం.ప్రజల ప్రాణాలు ముఖ్యమా కొందరు వ్యాపారులు ఇచ్చే కాసులు ముఖ్యమో అధికారులు తేల్చుకోవాలి.ఈ వార్త కె.ఎస్.కె.న్యూస్ లో రావడం ఆలస్యం కొందరికి కాసుల వర్షం కురుస్తుంది.బ్యాచులు,బ్యాచులు,గుంప ులు ,గుంపులుగా అక్కడికి చేరుకొని పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చేపల చెరువుల వద్ద పోలీసులు కన్నేస్తే అక్కడికి ఎవరెవరు చేరుకుంటారో తెలుస్తుంది.సోమ్మొకడిది,సోకోకడిదిగా మారిపోయింది.వార్తలు రాయడం ఒకరిది ఆదాయం మరొకరిదిగా మారిపోయింది.కలికాలం ఏమి చేయలేని పరిస్థితి. ఎనీ ఇన్వెస్టిగేషన్ న్యూస్,కొందరి జొబుల్ ఫుల్.